***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : సెప్టెంబర్ 6, 2016

# అక్రమ అరెస్టుకు వామపక్షాల ఖండన

తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలంలో ప్రజలకు హానికరమైన దివీస్ ఫ్యాక్టరీ ఏర్పాటును ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రజలపై నిర్బంధం ఆపాలని వామపక్షాలు కోరుతున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా జరుపుకుంటున్న బహిరంగ సభను అడ్డుకొని సి.పి.ఐ.(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్యతో సహా వివిధ వామపక్ష, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాము.

తొండంగి మండలం పంపాదిపేట గ్రామంలో ఏర్పాటు చేయతలపెట్టిన దివీస్ ఫ్యాక్టరీ వల్ల కాలుష్యం బారిన పడతామని అక్కడి ప్రజలు ఫాక్టరీ పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఫ్యాక్టరీ వద్దంటున్న ప్రజలపై లాఠీచార్జి చేయడం, వారికి సంఘీభావంగా వెళ్ళిన నాయకులను సైతం అరెస్టు చేయడం ప్రజాతంత్ర హక్కులు కాలరాయడమే. ఇక్కడ ప్రజాస్వామ్య బద్దంగా సభ నిర్వహిస్తామని వారం క్రితమే ప్రకటించాము. శాంతియుతంగా సభ నిర్వహించుకోవడానికి ప్రయత్నిస్తుంటే నిన్నటి నుండి ముందస్తు అరెస్టులు చేయడం, రెండు రోజులుగా గ్రామల్లో వందలాదిమంది పోలీసులను మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురిజేయడం ప్రభుత్వ నిరంకుశపోకడకు నిదర్శనం. తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాతోసహా మరికొందరి వామపక్ష నాయకులను ముందుగానే హౌస్ అరెస్టులు చేశారు. సి.పి.ఐ.(యం) రాష్ట్ర కార్యదర్శి మధుతో పాటు, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య, సి.పి.ఐ.(యం), రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నర్సింహారావు, సి.పి.ఐ. జిల్లా కార్యదర్శులు డి.శేషబాబ్జీ, మధు, సి.పి.ఐ.(యం.ఎల్.) జనశక్తి (రాజన్న) నాయకులు కర్నాకుల వీరాంజనేయులు, సిపిఐ(యంఎల్) జిల్లా కార్యదర్శి ఉడతా బంగార్రాజులను అరెస్టు చేశారు. అమలాపురం మాజీ పార్లమెంటు సభ్యులు జి.వి. హర్షకుమార్, మాలమహానాడు నాయకులు పండు అశోక్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి జి.అప్పారెడ్డి, సి.ఐ.టి.యు, ఎస్ఎఫ్ఐ నాయకులతోపాటు మరో 100 మందికిపైగా అరెస్టు చేశారు.

అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రజాతంత్రవాదులు, మేధావులు ప్రభుత్వ నిర్భంద చర్యలు ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**(కె.రామకృష్ణ)** సిపిఐ
**(వై.వెంకటేశ్వరరావు)** సిపిఐ(యం)
**(వై.సాంబశివరావు)** సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(గుర్రం విజయకుమార్)** సిపిఐ(యంఎల్)
**(యం.వెంకటరెడ్డి)** యంసిపిఐ(యు)
**(ఎన్.మూర్తి)** సిపిఐ(యంఎల్)లిబరేషన్

**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)** సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ
**(బి.ఎస్ అమర్ నాథ్)** యస్‌యుసిఐ(సి)
**(పి.వి.సుందరరామరాజు)** ఫార్వర్డ్‌బ్లాక్
**(జానకి రాములు)** రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ